### కరెంట్ కష్టాలు తీరాయి



నేను 20 ఏళ్లుగా వ్యవసాయం చేస్తున్నా. గతంలో కరెంట్ కోతలతో రాత్రింబవళ్లు ఇబ్బందులు పడ్డాం. కరెంట్ కోతలతో మోటర్లు, ట్రాన్స్‌ఫార్మర్లు కాలిపోవడం జరిగేవి. కానీ.. ఇప్పుడు అలాంటి కష్టాలు లేవు. తెలంగాణ ప్రభుత్వంలో పూర్తిగా కరెంట్ ఉండడం, బావులు, బోర్లలో నీరు ఉండడంతో 24 గంటల కరెంట్‌తో బాగా పంటలు పండుతున్నాయి. ఆటోమేటిక్ స్టార్టర్లతో ఇంటి వద్ద నుంచే పొలాలకు నీరు పారించుకొంటున్నాం. సీఎం కేసీఆర్ వచ్చిన తరువాత కరెంట్ కష్టాలు పూర్తిగా తీరాయి.

– నెల్లూరి వెంకన్న, రైతు, కూసుమంచి

### మూడు గంటల కరెంట్ సరిపోదు



కాంగ్రెస్ చెబుతున్నట్లు మూడు గంటల కరెంట్‌తో రోజుకు ఒక్క మడి కూడా నీరు పారదు. కేసీఆర్ ప్రభుత్వం ఇప్పుడు ఇస్తున్న 24 గంటల వ్యవసాయ విద్యుత్‌తో రెండు పంటలు పండించుకుంటున్నం. 10హెచ్‌పీ మోటర్‌తో మొత్తం 3 గంటల్లోనే పొలానికి నీళ్లు పారించుకోవచ్చన్న రేవంత్‌రెడ్డి మాటలు పచ్చి బూటకం. ఎన్నికల్లో మాయ మాటలు చెప్పి లాభం పొందేందుకే పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి ఇలా మాట్లాడుతున్నారు. 24 గంటల వ్యవసాయ విద్యుత్ ఉచితంగా ఇస్తున్న బీఆర్‌ఎస్ పార్టీకే అండగా నిలుస్తాం.

– వీరబాబు, రైతు, పినపాక

### తెలంగాణ పథకాలు అద్భుతం



నేను వ్యవసాయ అనుబంధ ప్రైవేటు కంపెనీలో మూడేళ్లుగా తెలంగాణలో పనిచేస్తున్నా. మా స్వగ్రామం గోగులంపాడులో 5 ఎకరాల సొంత భూమి ఉంది. అక్కడి సర్కారు విధానాలకు తెలంగాణ ప్రభుత్వం రైతాంగానికి అందిస్తున్న ప్రోత్సాహకాలకు సంబంధం లేదు. ఇక్కడి రైతాంగానికి నిరంతర విద్యుత్, రైతుబంధు, సకాలంలో ఎరువులు అందుతున్నాయి. సబ్సిడీలపై డ్రిప్, పైపులైన్లు సైతం ఇస్తున్నారు. ఇలాంటి విధానాలు మా దగ్గర కూడా అమలు కావాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నా.

– సొగసాని సత్యమురళి, ఏలూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్

### నాటి కష్టాలు మళ్లీ రావొద్దు



పొలాలు, చేలకు ఆరుతడులు కట్టేందుకు గతంలో అష్టకష్టాలు పడ్డాం. ఆ పరిస్థితులు మళ్లీ రాకుండా ఉంటేనే మంచిది. తెలంగాణ వచ్చిన తర్వాత ప్రభుత్వం రైతులకు 24 గంటల కరెంట్ ఇవ్వడం వల్ల మాకున్న 20 ఎకరాల మెట్ట, వరి పొలానికి పుష్కలంగా నీరు పారుతోంది. ఇక పంటలకు ఢోకా లేదు. మళ్లీ కాంగ్రెస్ అధికారంలోకి వస్తే రైతుల బతుకులు మళ్లీ అగాధంలో పడతాయి. తెలంగాణ ప్రభుత్వంలో రైతులంతా సంతోషంగా ఉన్నారు. రైతుబంధు సాయంతో పెట్టుబడికి ఇబ్బందులు లేకుండా సకాలంలో ఎరువులు, విత్తనాలు తీసుకొని పంటలు పండించుకుంటున్నాం. తెలంగాణ ప్రభుత్వమే మళ్లీ అధికారంలోకి రావాలి.

– దూళిపాళ్ల గోపాలకృష్ణ, రైతు, గుడిపాడు, పాల్వంచ

### రైతు బాధలు తెలిసిన నేత కేసీఆర్



రైతు బాధలు తెలిసిన నేత కేసీఆర్. గతంలో వైరా రిజర్వాయర్ పరిధిలో నాకు మూడెకరాల వ్యవసాయ భూమి ఉండేది. కరెంటు మోటర్ల ద్వారానే వ్యవసాయం చేస్తుండేవాడిని. పదేళ్లుగా 24 గంటలు కరెంటు ఇవ్వడం ఆనందంగా ఉంది. ఇంత చేస్తున్న సీఎం కేసీఆర్‌కు రాబోయే రోజుల్లో మళ్లీ ముఖ్యమంత్రి కావాలి.

– సంపసాల హనుమంతరావు, రైతు, వైరా

# పాముకాట్లు మాకొద్దు!



### రేవంత్‌కు అవగాహన లేదు



వ్యవసాయ రంగంపై పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డికి అవగాహన లేదు. చిన్న, సన్నకారు రైతులకు 3 గంటల కరెంట్ సరిపోతుందనడంలోనే ఆయన ఆంతర్యమేమిటో అర్థమవుతోంది. రైతాంగం 10హెచ్‌పీ మోటర్లు వాడతారంటూ మరో మారు అనడం ఆయనకు అవగాహన లేకపోవడమే. రైతాంగం బోర్లకు 3హెచ్‌పీ లేదా 5హెచ్‌పీ మాత్రమే విని యోగిస్తారనే సంగతి తెలియకపోవడం విడ్డూరంగా ఉంది.

– అడపా శంకరయ్య, రైతు, రామచంద్రాపురం, కొణిజర్ల మండలం

### కాంగ్రెస్ తరం కాదు



తెలంగాణ ఏర్పాటు అనంతరం బీఆర్ఎస్ సర్కారు అవలంబిస్తున్న రైతు సంక్షేమ కార్యక్రమాలను కాంగ్రెస్ కొనసాగించడం వారి తరం కాదు. కాంగ్రెస్ హయాంలో ఏ సమయంలో కరెంట్ వచ్చేది ఎవరికీ తెలియకపోయేది. రాత్రి సమయంలో పొలాలకు నీరు పెట్టేందుకు వెళ్లి విద్యుత్ షాక్‌లు, పాము, తేలు కాట్ల మరణాలు కోకొల్లలు. రైతాంగానికి అనుకూలమైన విధానాలు కొనసాగాలంటే కేసీఆర్ ప్రభుత్వం మళ్లీ కొనసాగాలి.

– దొండపాటి నరసింహారావు, రైతు, బస్వాపురం

### రైతుల పాలిట శాపం కాంగ్రెస్



సన్న, చిన్నకారు రైతులకు కేవలం 3 గంటల కరెంట్ కంటే ఎక్కువ అవసరం లేదని రేవంత్‌రెడ్డి మాట్లాడడం హాస్యాస్పదం. రైతుల కష్టాలు తెలియని కాంగ్రెస్ నాయకులు వ్యవసాయానికి అందించే విద్యుత్‌పై మాట్లాడే అర్హత లేదు. కాంగ్రెస్ పార్టీ రైతుల పాలిట శాపంగా మారింది. బీఆర్‌ఎస్ ప్రభుత్వంలో రైతులకు సీఎం కేసీఆర్ నిరంతరాయంగా 24 గంటల విద్యుత్ అందిస్తుండడంతో రైతులు రెండు పంటలు పండించుకుంటూ సంతోషంగా ఉన్నారు. కాంగ్రెస్ నాయకుల మాటలను రైతులు నమ్మరు.

– తాటి వెంగళరావు, రైతు, పద్మాపురం, కరకగూడెం మండలం

### మా కష్టాలు కాంగ్రెసోళ్లకు తెలియదు



రైతుల కష్టాలు కాంగ్రెస్ నాయకులకు తెలియదు. గతంలో వారి పాలనలో అరిగోసపడ్డాం. సమయానికి విద్యుత్ ఇవ్వకపోవడంతో పంటలు పండించలేక అప్పులు పాలయ్యేవాళ్లం. మళ్లీ 3 గంటల కరెంట్ చాలని కాంగ్రెస్ నాయకులు అంటున్నారు. కాంగ్రెస్ నాయకులకు అధికారంపై ఉన్న శ్రద్ధ రైతులపై లేదు. సీఎం కేసీఆర్ పాలనలో రైతులు 24 గంటల కరెంట్‌ను సంపూర్ణంగా సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా ఎదుగుతున్నారు. రైతులు కోరికోరి కష్టాలు తెచ్చుకోరు.

– ఇర్ప సత్యం, రైతు, గొల్లగూడెం, కరకగూడెం మండలం

### బీఆర్‌ఎస్ ప్రభుత్వంలోనే రైతులు పచ్చగా..



రాష్ట్రంలో రైతులు పచ్చగా ఉన్నారంటే దానికి కారణం సీఎం కేసీఆర్, బీఆర్‌ఎస్ ప్రభుత్వమే. గత కాంగ్రెస్ ప్రభుత్వంలో నానా అవస్థలు పడ్డాం. వ్యవసాయానికి కరెంట్ ఎప్పుడు ఇస్తారో.. ఎప్పుడు తీస్తారో తెలియదు. ట్రాన్స్‌ఫార్మర్ల ఫీజులు పోవడం, రాత్రి సమయాల్లో మోటర్లకు కరెంట్ ఇవ్వడంతో చుట్టుపక్కల్లో నా సహచర రైతులు పాము, తేలు కాట్లకు గురై మృతి చెందారు. వారి కుటుంబాలు రోడ్డున పడ్డాయి. మళ్లీ కాంగ్రెస్ వస్తే అదే పరిస్థితి దాపురించే పరిస్థితి ఉంది. కాంగ్రెస్ నాయకుల మాటలు నమ్మం.

– పోలెబోయిన సత్యం, రైతు, రఘునాథపాలెం, కరకగూడెం మండలం

### రైతులకు దేవుడు సీఎం కేసీఆర్



వైరా రిజర్వాయర్ ఆయకట్టు పరిధిలో పది ఎకరాల్లో 30 ఏళ్లుగా కరివేపాకు పంట సాగు చేస్తున్నా. కాంగ్రెస్ హయాంలో నిరంతరం కరెంటు కష్టాలతో పంట పండించడానికి ఇబ్బందిపడ్డా. పదేళ్లుగా కేసీఆర్ ప్రభుత్వంలో సాగు, తాగునీరు ఉండడం, కరెంటు కష్టాలు లేకపోవడంతో పంట సాగు చేసి లాభాలు పొందుతున్నా. ఇబ్బంది లేకుండా కరెంటు ఇస్తున్న సీఎం కేసీఆర్ ప్రభుత్వమే మళ్లీ రావాలి.

– శరణు సత్యం, రైతు, వైరా

### 3 గంటల కరెంటుతో సాగు ఎలా?



కాంగ్రెస్ నాయకులు అన్నట్లు 3 గంటల కరెంట్ ఇస్తే వ్యవసాయం చేయడం ఎలా సాధ్యమవుతుంది. అలా ఇస్తే రెండు మడులు కూడా తడవడం కష్టమే. 10హెచ్‌పీ మోటర్‌కు రూ.50వేల ఖర్చు వుతుంది. పైపులకు రూ.50వేలు అవుతుంది. నేనిప్పుడు 3హెచ్‌పీ మోటర్ వాడుతున్న. నాకు రెండెకరాల మిర్చి తోట ఉంది. సీఎం కేసీఆర్ వచ్చినంక 24 గంటల కరెంట్ వస్తున్నది. మంచిగా వ్యవసాయం చేస్తున్నం. రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేవు. పంటలు బాగా పండుతున్నయి. కొంచెం బాగుపడుతున్నం.

– ఈసం రామకృష్ణ, మిర్చి రైతు, జగదాంబగుంపు, ఇల్లెందు మండలం

### రైతులను ముంచే మాటలొద్దు



నాకు ఎకరంన్నర తోట ఉంది. ఇందులో కొంత వంగ, మిర్చి, వరి పంట వేసిన. 24 గంటల కరెంట్ ఇస్తుంటనే బోరులో నీరు సరిపోక కొంచెం సేపు మోటర్ వేసి అపుకుంటూ నడుపుకుంటున్న. అలాంటిది 3 గంటలు ఇస్తామంటే ఒక్క మడి కూడా తడవదు. కాంగ్రెస్ నాయకులు చెబుతున్న 10హెచ్‌పీ మోటర్లు పెడితే నీళ్లు ఎక్కడున్నవి. సీఎం కేసీఆర్ ఇప్పుడిస్తున్న 24 గంటల నాణ్యమైన కరెంటు రైతులకు ఎంతో మేలు చేస్తున్నది. 3 గంటల కరెంట్ ఎట్టి పరిస్థితుల్లో సరిపోదు. రైతులను ముంచే మాటలు చెప్పొద్దు.

– పసుపులేటి సీతయ్య, రైతు, మోదుగులగూడెం, ఇల్లెందు మండలం

### అప్పుడు కన్నీళ్లే మిగిలాయి



60 ఏళ్ల కాంగ్రెస్ పాలనలో రైతులకు కన్నీళ్లు, కష్టాలే మిగిలాయి. రైతులకు 24 గంటల విద్యుత్‌ను బీఆర్‌ఎస్ ప్రభుత్వంలో సీఎం కేసీఆర్ నిరంతరాయంగా అందిస్తున్నారు. మళ్లీ కాంగ్రెస్ నాయకుల మాయమాటలు నమ్మి మోసపోం. రైతులకు 3 గంటల కరెంట్ చాలు.. 10హెచ్‌పీ మోటర్లు బిగించాలి అనే మాటలు రైతులను ఇబ్బంది పెట్టేందుకు చేసే కుట్ర. రైతులు కాంగ్రెస్ మాటలు నమ్మే పరిస్థితిలో లేరు.

– ఇర్ప నరసింహారావు, రైతు, పడిగాపురం, కరకగూడెం మండలం

### బీఆర్‌ఎస్ ప్రభుత్వంలోనే మేలు



గత పాలకులు వేళకు కరెంటు ఇవ్వకుండా ముప్పుతిప్పలు పెట్టారు. కానీ.. తెలంగాణ ప్రభుత్వం కరెంటు విషయంలో ఎంతో మేలు చేసింది. నాకు 5 ఎకరాల భూమి ఉంది. 24 గంటలు ఉచిత కరెంట్ ఇవ్వడంతో రెండు పంటలు పుష్కలంగా పండుతున్నాయి. ఇప్పటి వరకు రైతుల గురించి పట్టించుకున్న ప్రభుత్వాలే లేవు. సీఎం కేసీఆర్ రైతుల సంక్షేమం కోసం ఎన్నో పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తున్నారు. ఈ మధ్యల్లో వచ్చే వేరే పార్టీలవైపు కన్నెత్తి కూడా చూడం. మా మద్దతు మా సీఎం కేసీఆర్ సార్‌కే.

– భూక్యా లాలేసింగ్, రైతు, రేగళ్ల పెద్దతండా

### 10హెచ్‌పీ మోటర్లతో అధిక భారం



10హెచ్‌పీ మోటర్లు ఉపయోగిస్తే ఆర్థిక భారం పడుతుంది. 10హెచ్‌పీ మోటర్ల వల్ల బోరు బావులు త్వరగా ఇంకిపోయే ప్రమాదం ఉంది. రైతులకు 3 వ్యవసాయ పంపు సెట్లు 3,5 హెచ్‌పీ మోటర్లైతే సరిపోతాయి. అంతకంటే ఎక్కువ హార్స్ పవర్ అవసరం లేదు. ప్రస్తుతం 3, 5 హెచ్‌పీ మోటర్లతో రైతులు ఇబ్బంది లేకుండా నీళ్లు పెట్టుకుంటున్నారు. 24 గంటల విద్యుత్ ఇవ్వడంతోనే రైతులకు మేలు జరిగినట్లు అవుతుంది.

– సయ్యద్ ఇమామ్, రైతు, పినపాక